కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 24:కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో శుక్రవారం కూరగాయల ధరలు(కేజీ-రూపాయలు) క్రింది విధంగా ఉన్నాయి. టమాట 27, వంకాయ 23, బెండకాయ 45, పచ్చిమిర్చి 50, బజ్జి మిర్చి 40, కాకరకాయ 35, బీరకాయ 35, క్యాబేజి 17, ఫ్రెంచ్ బీన్స్ 125, క్యారెట్ 40, కాలీఫ్లవర్ 18, దొండ 31, చిక్కుడు 70, గోరుచిక్కుడు 40, బీట్‌రూట్ 19, క్యాప్సికం 45, ఆలుగడ్డ 31, కీరా 18, దోసకాయ 23, సొరకాయ11, పొట్లకాయ (1)18, కందగడ్డ 55, ఉల్లిపొరక 55, ఉల్లిగడ్డ 24, మామిడికాయ(1) 10 నుంచి 15, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 40గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

చీటింగ్ కేసులో నిందితుడి రిమాండ్

కుత్బుల్లాపూర్, మే 24:కెమికల్ ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని మోసం చేసి తప్పించుకొని తిరుగుతున్న నిందితుడిని పేట్‌బషీరాబాద్ పోలీసులు పట్టుకొని రిమాండ్‌కు తరలించిన ఘటన శుక్రవారం చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దూలపల్లిలోని జీవరాజ్ అనే వ్యక్తి జేపీకెం కార్పొరేషన్ పేరుతో కెమికల్ సంస్థను నిర్వహిస్తున్నాడు. తనకు కావలసిన కెమికల్ మెటీరియల్ కర్ణాటకలో నుంచి తక్కువ ధరకు వస్తుందని ఓ మధ్యవర్తులతో గుజరాత్ రాష్ట్రం థానే ప్రాంతానికి చెందిన పటేల్ భావిభాయ్ పరిచయమయ్యాడు. ఆ తర్వాత మెటీరియల్ కోసం జీవరాజ్ తన బ్యాంకు అకౌంట్ నుంచి రూ.12,98,956 నగదును ఆన్‌లైన్ ద్వారా బదిలీ చేశాడు. రోజులు గడుస్తున్నా మెటీరియల్ రాక పోవడంతో పాటు అతడి ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తుండటంతో మోసపోయినట్లు భావించిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తు న్నారు. నిందితుడు గుజరాత్ రాష్ట్రం థానేలో ఉన్నాడని తెలుసుకొని రెక్కీ నిర్వహించి పట్టుకొని అదుపులోకి తీసుకొని మేడ్చల్ కోర్టుకు హాజరుపర్చారు. దీంతో తన వద్ద ఉన్న రూ.8 లక్షలు మాత్రమే రికవరీ చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కాగా, ఇదే కేసులో మరో నలుగురు నిందితులైన భరత్, కుందన్, జయేశ్, హిరెన్‌ల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

నాలా పూడికతీతకు రూ.4.29 కోట్లు

- జంట సర్కిళ్ల లో వేగంగా పనులు
- 3 ప్యాకేజీల్లో.. 53 కిలోమీటర్ల దూరం
- నెలాఖరులోగా పూర్తికానున్న పనులు



వర్షం నీటి కాల్వలో యంత్రాల సాయంతో పూడికను తొలగిస్తున్న దృశ్యం

కేపీహెచ్‌బీ కాలనీ, మే 24: కూకట్‌పల్లి, మూసాపేట సర్కిళ్ల పరిధిలో వర్షనీటి కాల్వల్లో పూడికతీత పనులు వేగంగా సాగుతున్నాయి. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని వేసవి కాలంలోనే నాలాల్లో పేరుకపోయిన వ్యర్థాలను తొలగించే పనులను జీహెచ్ ఎంసీ ప్రారంభించింది. గతంలో నాలాల పూడికతీత పనులు సక్రమంగా జరగడంలేదని పలు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో గతేడాది నుంచి పారదర్శకంగా పనులు జరిగేలా పకడ్బందీగా నిబంధనలు రూపొందించారు. నాలా పూడికతీత పనులకు నిధులు మంజూరు కావడం, కాంట్రాక్టర్లకు పనులు అప్పగించే తతంగం పూర్తైంది. కొత్త నిబంధనల ప్రకారం.. ప్రస్తుతం నాలాల్లో ఉన్న వ్యర్థాలు, మట్టిని తొలగించి నిర్మాణుష్య ప్రదేశాలకు తరలించాల్సి ఉంటుంది. వర్షాకాలం ముగిసిన తర్వాత డిసెంబర్ వరకు నాలాలో ఎలాంటి చెత్తాచెదారం పేరుకపోయినా ఆ మట్టిని, వ్యర్థాలను తీసే బాధ్యత సదరు కాంట్రాక్టరుపైనే ఉంటుంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది నాలాల పూడికతీత పనులు పక్కాగా జరుగుతాయని అధికారులు చెబుతున్నారు.

జంట సర్కిళ్లలో 53 కిలోమీటర్ల దూరం..

కాలనీలు, బస్తీలగుండా ప్రవహించే ముఖ్యమైన వర్షనీటి కాలువలను గుర్తించి పూడికతీత పనులను ప్రారంభించారు. జంట సర్కిళ్లలో ఈ ఏడాది 53 కిలోమీటర్ల దూరం నాలాల్లో వ్యర్థాలను తొలగించనున్నారు. వర్షనీటి కాలువలలో పూడికతీత పనుల కోసం రెండు సర్కిళ్లలో మూడు ప్యాకేజీ పనులకు గాను రూ.4.29 కోట్ల నిధులు మంజూరయ్యాయి. కూకట్‌పల్లి సర్కిల్‌లో 1 ప్యాకేజీలో పనులకు రూ.1.10 కోట్లు కేటాయించగా.. 20 కిలోమీటర్ల దూరం నాలాలలో వ్యర్థాలను తొలగించాలి. అలాగే మూసాపేట సర్కిల్‌లో రెండు ప్యాకేజీ పనులకు గాను రూ.2.19 కోట్ల కేటాయింపు జరిగింది. ఈ నిధులతో సర్కిల్ పరిధిలో నాలాలో పేరుక పోయిన పూడికనంతా తీయాల్సి ఉన్నది.

యంత్రాలు.. మనుషులతో..

జంట సర్కిళ్ల పరిధిలో నాలాల పూడికతీత పనులకు యంత్రాలను ఉపయోగించనున్నారు. ప్రధాన కాలువలలో యంత్రాల సాయంతో, చిన్న కాలువలలో మనుషుల సాయంతో వ్యర్థాలను తొలగిస్తారు. వర్షనీటి కాలువల నుంచి తొలగించిన మట్టిని గట్టుపైన వేసిన తర్వాత ఆ మట్టి, వ్యర్థాలను తిరిగి వాహనాల్లో నిర్మాణుష్య ప్రాంతాలకు తరలించాల్సి ఉంటుంది. పనులు పూర్తైన తర్వాత కూడా డిసెంబర్ వరకు నాలాల్లో మట్టి, వ్యర్థాల వల్ల ఇబ్బందులు ఎదురైతే సదరు కాంట్రాక్టర్ ఆ మట్టిని తొలగించాల్సి ఉంటుంది. ఈ పనుల వల్ల వర్షాకాలంలో నీటి ప్రవాహానికి ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయి. వేసవిలోనే పనులు పూర్తిచేస్తామని వర్షాకాలం నాటికి కాలువలన్నీ శుభ్రంగా మారుస్తామని అధికారులు పేర్కొంటున్నారు.

కూకట్‌పల్లి సర్కిల్‌లో పూడికతీత పనులను పరిశీలిస్తున్న డీఈ, ఏఈలు

నెలాఖరులోగా పనులు పూర్తి..

వర్షనీటి కాలువల్లో పూడికతీత పనులు వేగంగా సాగుతున్నాయి. గతంలో మాదిరిగా కాకుండా అన్ని ప్రధాన నాలాల్లో వ్యర్థాలు, మట్టిని తొలగిస్తాం. మరలా నాలాలో మట్టి చేరకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. కొత్త నిబంధనలతో పారదర్శకంగా పూడికతీత పనులు జరుగుతాయి. మే నెల చివరి నాటికి పూడికతీత పనులన్నీ పూర్తి చేస్తాం. – *గోవర్ధన్, ఈఈ, కూకట్‌పల్లి సర్కిల్*

నలగండ్లలో ముగిసిన కవాచ్ 360 సమ్మర్ క్యాంపు

శేరిలింగంపల్లి, మే 24: ప్రభుత్వ పాఠశాలల్లోని పేద విద్యార్థులకు చదువుల్లో ప్రావీణ్యం పెంపొందించే లక్ష్యంతో 'కవాచ్-360' కార్యక్రమం నిర్వహించామని తెల్లాపూర్ నైబర్‌వుడ్ అసోసియేన్ అధ్యక్షుడు రమణ ఈశ్వరగారి అన్నారు. నలగండ్లలోని ఇంజినీయం ఫౌండేషన్ స్కూల్‌లో 3 వారాలపాటు నిర్వహించిన సమ్మర్ క్యాంపు ప్రత్యేక శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. రమణ ముఖ్యఅతిథిగా హాజరైన విద్యార్థులకు, ప్రోగ్రామ్ వలంటీర్లకు ప్రోత్సాహక సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ .. నలగండ్ల పరిసర ప్రాంతాల్లోని వివిధ ప్రభుత్వ పాఠశాలకు చెందిన దాదాపు 126 మంది విద్యార్థులు ఉత్సాహంగా ఈ వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కన్వీనర్ కవితా, తెల్లాపూర్ నైబర్‌వుడ్ అసోసియేన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు మదన్, రామ్మూర్తిలతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

శిబిరంలో పాల్గొన్న ప్రభుత్వ పాఠశాలలకు చెందిన చిన్నారులు



పోటీల్లో పాల్గొన్న వెటరన్ అథ్లెట్, ఎంఎల్ఆర్ఐటీ కళాశాల చైర్మన్ లక్ష్మణ్‌రెడ్డి,తదితరులు

పాన్ ఇండియా మాస్టర్స్ గేమ్స్‌లో ఎంఎల్ఆర్ఐటీ కళాశాల చైర్మన్ అద్భుత ప్రతిభ

దుండిగల్, మే 24 : దుండిగల్‌లోని మల్లారెడ్డి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంఎల్ఆర్ఐటీ) కళాశాల చైర్మన్ మల్లారెడ్డి లక్ష్మణ్‌రెడ్డి పాన్ ఇండియా మాస్టర్స్ గేమ్స్‌లో స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొని అద్భుత ప్రదర్శన కనబర్చారు. గచ్చిబౌలీలోని ఇండోర్, ఔట్‌డోర్ స్టేడియాలతోపాటు సికింద్రాబాద్‌లోని జీహెచ్ఎంసీ స్విమ్మింగ్‌పూల్, ఆర్సీసీ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ పోటీల్లో 200 మీటర్ల ఫ్రీస్టైల్‌లో 1వ స్థానం, 50 మీటర్ల ఫ్రీస్టైల్‌లో 2వ స్థానం, 100 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్‌లో 1వ స్థానం, 50 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్‌లో 2వ స్థానంలో మల్లారెడ్డి లక్ష్మణ్ రెడ్డి అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే, ఎంఎల్ఆర్ఐటీ ఫౌండర్ సెక్రటరీ మల్లారెడ్డి రాజశేఖర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మల్లారెడ్డి లక్ష్మణ్ రెడ్డి తమకు అందరికీ స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఆయన్ని ఆదర్శంగా తీసుకుని తమ కళాశాలలో అంతర్జాతీయ స్థాయి క్రీడా సదుపాయాలు కల్పించామని, క్రీడలను, క్రీడాకారులను ఎల్లప్పుడు ప్రోత్సహిస్తున్నామన్నారు. అంతే కాకుండా ప్రతి సంవత్సరం రూ.1.5 కోట్ల నిధులను క్రీడాకారుల కోటాలో స్కాలర్ షిప్స్ ఇచ్చి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

తనను కలిసేందుకు వచ్చిన బీఆర్ఎస్ శ్రేణులతో సమావేశమైన కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ

దుండిగల్, మే 24 : ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత, దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ అన్నారు.దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన ప్రజలు, యువకులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు శుక్రవారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో కృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి తమ, తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు సంక్షేమ సంఘం ప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

నిథిమ్‌లో అలరించిన ఫుల్‌మూన్ నైట్

గచ్చిబౌలిలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (నిథిమ్)లో ఫుల్ మూన్ ఫెస్ట్ ఆకట్టుకున్నది. క్యాంపస్‌కు చెందిన పలువురు బీబీఏ గ్రూపునకు చెందిన విద్యార్థులు గురువారం రాత్రి నిర్వహించిన మ్యూజికల్ ఈవెంట్‌లో తమదైన శైలిలో పాటలు పాడుతూ అందరినీ ఉర్రూతలూగించారు. హిందీ, ఇంగ్లిష్, తెలుగు గీతాలు ఆలపించి అలరించారు. ఈ కార్యక్రమంలో నిథిమ్ అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. – *శేరిలింగంపల్లి, మే 24*

యజ్ఞ హోమాలతో శాంతి, సౌభాగ్యాలు

యజ్ఞ హోమాలతో శాంతి, సౌభాగ్యాలు కలుగుతాయని మోతీనగర్ శంకర మఠం కార్యనిర్వహణ అధికారి సీఎస్ఆర్ మూర్తి పేర్కొన్నారు. శుక్రవారం వైశాఖ మాసం సందర్భంగా శంకరమఠం ఆవరణలో చండీ హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూర్వం రాజులు రాజ్యాలను కైవసం చేసుకోవడానికి శాంతి యుత వాతావరణంలో హోమాలు నిర్వహించే వారన్నారు. నేడు శాంతి సౌభాగ్యాలు, సుఖసంతోషాలు కలుగడానికి ఈ హోమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. – *అల్లాపూర్, మే 24*

విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

బాలానగర్, మే 24: 33/11 కేవీ విద్యుత్ మరమ్మతు పనులు, చొట్ల కొమ్మల తొలగింపు కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని బోయిన్‌పల్లి సెంట్రల్ బ్రేక్‌డౌన్(సీబీడీ) ఏడీఈ పణ్యాల శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం 11 నుంచి 12.30 వరకు ఫిరోజ్‌గూడ, సీతారాంపురం ఫీడర్ పరిధిలో, మధ్యాహ్నం 1.30 నుంచి 3 గంటల వరకు బీబీఆర్ హాస్పిటల్, ఓల్డ్‌బోయిన్‌పల్లి ఫీడర్ పరిధిలో, 3.30 గంటల నుంచి 5 గంటల వరకు సాహ్రూట్, హస్మత్‌పేట ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.

■ మాదాపూర్ : హఫీజ్‌పేట్‌లోని పలు ప్రాంతాల్లో తాత్కాలికంగా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎలక్ట్రికల్ ఏఈ రాజేందర్ తెలిపారు. ఇందులో భాగంగా 11 కేవీ ప్రేమ్ నగర్ ఫీడర్ పరిధిలోని ప్రేమ్ నగర్ వెనకాల వైపు, 100 ఫీట్ రోడ్డు కుడి, ఎడమ వైపు, హఫీజ్‌పేట్, మార్తాండనగర్, ప్రేమ్ నగర్ బి బ్లాక్, మనీఫ్ కాలనీ ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు, 11 కేవీ మార్కెట్ ఫీడర్ పరిధిలోని ప్రేమ్‌నగర్ వెనకాల వైపు, రోలింగ్ మెడాల్స్, సీఎం తోట వైపు, 100 ఫీట్ రోడ్డు కుడి, ఎడమ ప్రాంతాల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 11 కేవీ మార్తాండ నగర్ మార్తాండ నగర్, ప్రేమ్ నగర్ ప్రధాన రహదారి, హనీఫ్ కాలనీ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 3:30 గంటల వరకు, 11 కేవీ ఫీడర్ వైశాలినగర్ పరిధిలో వైశాలినగర్, ఉషోదయ ఎన్‌క్లేవ్, మంజీరా పైప్‌లైన్ రోడ్డు, ఏపీఎన్‌జీఓస్ కాలనీ ప్రాంతాల్లో సాయంత్రం 3:30 నుంచి 5:30 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం కలుగనున్నట్లు ఆయన తెలిపారు.

■ శేరిలింగంపల్లి : తారానగర్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు సుదర్శనగర్ కాలనీ, భాగ్యలక్ష్మి కాలనీల్లో, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు పాపిరెడ్డికాలనీచ స్ప్రింగ్ వ్యాలీ కాలనీ, భాగ్యలక్ష్మి కాలనీల్లో విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు.

చెరువుల సుందరీకరణే లక్ష్యం

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



చెరువు సుందరీకరణ పనుల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఈర్ల చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

మాదాపూర్, మే 24: చెరువులో కలుషిత నీరు కలువకుండా చేపడుతున్న డ్రైనేజీ వ్యవస్థ మళ్లింపు పనులను వేగవంతం చేయాలని, వైశాలినగర్ నుంచి ఈర్లచెరువు అలుగు వరకు డ్రైనేజీ వ్యవస్థ మళ్లింపు కాల్వ నిర్మాణం పనుల్లో వేగం పెంచాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని ఈర్లచెరువు సుందరీకరణ, సంరక్షణ, అభివృద్ధి పనుల్లో భాగంగా రూ.7.73 కోట్ల అంచనా వ్యయంతో మురుగునీరు కలువకుండా చేపడుతున్న మురుగు నీరు మళ్లింపు నిర్మాణ పనులను శుక్రవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. చుట్టు పక్కల కాలనీల నుంచి వచ్చే మురుగు నీరు చెరువులో కలువకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మురుగు నీటి కాల్వపై స్లాబ్‌లు వేయాలని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పనులను వేగవంతం చేయాలన్నారు. చెరువు సుందరీకరణ పనుల్లో భాగంగా చెరువు కట్ట పటిష్ట పరిచేలా పునరుద్ధరణ, మురుగు నీరు చెరువులో కలువకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టు నిర్మించే మురుగు నీటి కాల్వ (యూజీడీ) నిర్మాణం, అలుగు మరమ్మతులు, చెరువు కట్ట బలోపేతం, పునరుద్ధరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులను చేపడుతామన్నారు. ఎరువులను సందరీకరించి, ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామన్నారు. చెరువులో తామర పువ్వులు పెంచి కలుషితం కాకుండా సందరీకరిస్తామన్నారు. చెరువులు కబ్జాలకు గురికాకుండా చెరువులను పూర్తిస్థాయిలో సంరక్షిస్తామన్నారు. నియోజకవర్గంలో అన్ని చెరువులను సుందరీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రసాద్, బాబుమోహన్ మల్లేశ్, మల్లేశ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

విద్యుత్ లైన్లకు నేడు మరమ్మతులు

పలు ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు తొలిగింపు..

దుండిగల్, మే 24 : 33/11కేవీ బొల్లారం సబ్‌స్టేషన్,11కేవీ మల్లంపేట్ ఫీడర్ పరిధిలోని కరెంట్‌వైర్లకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మల తొలిగింపు, ఫీడర్ మరమ్మతు పనుల కారణంగా శనివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మల్లంపేట్ గ్రామ పరిధిలోని మల్లంపేట్ విలేజ్, జీఎల్‌సీ భవన్స్ విల్లాస్, డ్రీం వ్యాలీ కాలనీ, ఆకాశ్‌లేఅవుట్, గ్రీన్‌పార్క్, ఏపీఆర్ విల్లాస్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ బి.సాయికిరణ్ తెలిపారు. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు బాలాజీ ఎన్‌క్లేవ్, ఖాజిపల్లి రోడ్డు, ప్రణీత్ జెమ్స్, ఆంధ్రా బ్యాంకు వెనుక ప్రాంతం, బీసీ కాలనీ తదితర ప్రాంతాల్లో కరెంటు సరఫరాను నిలిపి వేస్తున్నామన్నారు. వినియోగదారులు సమస్య గుర్తించి తమతో సహకరించాలన్నారు.

■ కేపీహెచ్‌బీ కాలనీ : కేపీహెచ్‌బీ కాలనీ విద్యుత్ సెక్షన్ పరిధిలో విద్యుత్‌లైన్ మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ విద్యాసాగర్ తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నంబర్ 1, రవి వైద్యశాల, ప్రసాద్ వైద్యశాల, ధనలక్ష్మి సెంటర్, ఈడబ్ల్యూఎస్ గృహాలు, శివాలయం రోడ్డు, రోడ్డు నెంబర్ 2, 3ల పార్కు పరిసర ప్రాంతాల్లో.. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు చైతన్యబార్, ఆర్ఎస్ బ్రదర్స్, శివమ్‌వరల్డ్, రిలియన్స్ గ్రాండ్ ఫ్యాక్టరీ, రోడ్డు నంబర్ 1 మసీదు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు.

■ కూకట్‌పల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో విద్యుత్‌లైన్ మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని ఏఈ చైతన్య ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఆర్‌కే స్ట్రీట్, సాసైటీ ఆఫీస్, వివేకనందనగర్, సుమిత్రానగర్ పరిసర ప్రాంతాల్లో, మధ్యాహ్నం 1.30 నుంచి సాయంత్రం 3 గంటల వరకు బాగ్ అమీర్ కాలనీలో, సాయంత్రం 3.30 గంటల నుంచి 5 గంటల వరకు బాగ్ అమీర్ విశాల్ హోటల్, రామాలయం టెంపుల్, కూకట్‌పల్లి గ్రామం పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని తెలిపారు.

■ బాలాజీనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో పనుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని ఏఈ శంకర్ నాయక్ తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కేపీహెచ్‌బీ కాలనీ 7వ ఫేజ్ పరిసర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 3.30 గంటల వరకు కాలనీ 7వ ఫేజ్ అంకుర వైద్యశాల పరిసర ప్రాంతాల్లో... సాయంత్రం 3.30 నుంచి 5 గంటల వరకు కేపీహెచ్‌బీ కాలనీ 4వ ఫేజ్, ఆర్‌టీఓ ఆఫీస్ ప్రాంతాల్లో సరఫరా నిలిచిపోతుందని తెలిపారు.

■ కొండాపూర్:విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు పనులతో కొత్తగూడ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు కొండాపూర్ ఏఈ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 11నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు గాయత్రి లేఅవుట్, కాంతివనం, సెంట్రల్ పార్క్ ఫేజ్-2, శిల్పా వ్యాలీ, మాధవహిల్స్, జేవీ హిల్స్‌లో, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వసంత విల్లాస్, సైబర్ విలేజ్, సైబర్ వ్యాలీ, సంకల్ప అపార్ట్‌మెంట్స్ ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

■ కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ సబ్‌స్టేషన్ పరిధి 11కేవీ కుత్బుల్లాపూర్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా ఉదయం 11 నుంచి 12.30 గంటల వరకు కరెంటు సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ రవీందర్ తెలిపారు. కుత్బుల్లాపూర్ విలేజ్, బీరప్పనగర్, మంజీర అపార్ట్‌మెంట్, క్రిష్ణకుంజు హోమ్స్, వీరస్వామినగర్, వెంకటేశ్వరనగర్, విమానపురికాలనీతోపాటు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు గణేశ్‌నగర్, షాథియేటర్ వెనకాల వీధి, జనహిత అసుపత్రి ఏరియాలో సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు.

■ గాజులరామారం సబ్‌స్టేషన్ పరిధి 11కేవీ గాజులరామారం ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఉషోదయకాలనీ, చిత్తారమ్మ టెంపుల్ ఎదురుగా, వెంకటేశ్వరగార్డెన్, బాలాజీలేఅవుట్, రాయల్‌ఫామ్, గాజులరామారం విలేజ్, 11కేవీ మహాదేవపురం ఫీడర్ పరిధి మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు యండమురి లేఅవుట్, ద్వారకనగర్, మల్లారెడ్డినగర్, ఆశ్రమ్, మహాదేవపురం, శ్రీరామచంద్రనగర్, బాలయ్యబస్తీ, వడ్డెరబస్తీ, గాజులరామారం, కరణమ్మకాలనీలో కరెంటు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ చైతన్యభార్గవ్ తెలిపారు.

■ మియాపూర్: విద్యుత్ లైన్ల మరమ్మతుల నేపథ్యంలో 11 కేవీ నందమూరి నగర్ ఫీడర్ పరిధిలో నందమూరి నగర్, హైదర్‌నగర్‌లలో శనివారం ఉదయం 11-12.30 వరకు, 11 కేవీ బృందావన్ కాలనీ ఫీడర్ పరిధిలో హైదర్‌నగర్, బృందావన్ కాలనీ, హైదర్‌నగర్‌లలో 1.30-3 వరకు , 11 కేవీ హైదర్‌నగర్ ఫీడర్ పరిధిలో హైదర్‌నగర్, బృందావన్ కాలనీలలో 3-5 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు హైదర్‌నగర్ ఏఈ తెలిపారు.

■ 11 కేవీ ఫేజ్-2 ఫీడర్ పరిధిలో భాగ్యనగర్ ఫేజ్ 2, ప్రతిమ హాస్పిటల్ లేన్, శివపార్వతి థియేటర్ లేన్, అడ్డగుట్ట రోడ్ నంబర్ 2 ప్రాంతాల్లో ఉదయం 11-12.30 వరకు , 11 కేవీ వినాయక నగర్ ఫీడర్ పరిధిలో హెచ్ఎంటీ శాతవాహన నగర్, రాంకీ పెరల్స్, శివాలయం టెంపుల్ వెనకవైపు ప్రాంతాల్లో మధ్యాహ్నం 1.30-3 వరకు , 11 కేవీ అడ్డగుట్ట ఫీడర్ పరిధిలో భాగ్యనగర్ ఫేజ్ 3, ఎంఎన్ఆర్ పాఠశాల లేన్, రామాలయం టెంపు ప్రాంతాల్లో 3.30-5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు ఏఈ తెలిపారు.

■ శేరిలింగంపల్లి : గచ్చిబౌలి సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతులు, చెట్ల కొమ్మల నరికివేత కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ వేణుగోపాల్ తెలిపారు. శనివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నానక్‌రాంగూడ, టీఎస్ఐఐసీ, బౌల్డర్‌హిల్స్, సాయిఐశ్వర్య కాలనీ, ఖాజగూడ, జైన్ అపార్టుమెంట్స్ ప్రాంతాలు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు ఖాజగూడ గ్రామం, ఖాజగూడ వీకర్ సెక్షన్ కాలనీల్లో విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

కొండాపూర్, మే 24:చికిత్స పొందుతూ... ఓ వృద్ధుడు మృతి చెందిన ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం, లింగంపల్లి మార్కెట్‌లో సీజనల్ ఫ్రూట్స్ అమ్ముకునే జిలానీ(70), ఈ నెల 22న మూర్ఛకు గురయ్యాడు. గమనించిన బోలెనాథ్ అంబులెన్స్‌కు సమాచారమిచ్చాడు. ప్రథమ చికిత్సనందించిన 108 సిబ్బంది, మెరుగ